క్లుప్తంగా

శ్రీవారి సేవలో అడిషనల్ ఎస్పీ



ఆలయం వెలుపల హిమవతి, ప్రసన్న కుటుంబసభ్యులు

రాపూరు: పెంచలకోన పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి, ఆదిలక్ష్మీదేవి, చెంచులక్ష్మీదేవిలను ఆదివారం నెల్లూరు జిల్లా అడిషనల్ ఎస్పీ హిమవతి, విజయవాడ విజిలెన్స్ అడిషనల్ ఎస్పీ ప్రసన్న కుటుంబసభ్యులతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి దేవస్థాన ఈఓ జనార్దన్‌రెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి వేదపండితుల ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందించారు.

రైతులకు మొక్కల పంపిణీ



మొక్కలను పంపిణీ చేస్తున్న గోవిందరాజులు

వెంకటగిరిరూరల్: స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో ఆదివారం రైతులకు మునగ, నిమ్మ, డ్రాగన్ ఫ్రూట్స్ మొక్కలను పంపిణీ చేశారు. కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.గోవిందరాజులు మాట్లాడుతూ భారత వ్యవసాయ పరిశోధన మండలి 75వ వ్యవస్థాపక, సాంకేతిక దినోత్సవం నిర్వహించామన్నారు. రైతులకు సేంద్రియ పద్ధతుల్లో వివిధ రకాల కూరగాయల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ బి.విజయశ్రీ, డాక్టర్ పి.నాగార్జునరెడ్డి, రాజీవన పాల్గొన్నారు.

రుద్రాక్ష మాలల పంపిణీ



భక్తులకు రుద్రాక్ష మాలలు అందజేస్తున్న ప్రతినిధులు

వాకాడు: బాలిరెడ్డిపాళెం ఆముదాలపాడు, వాకాడు గ్రామాలకు చెందిన వీరబ్రహ్మేంద్ర స్వామి భక్తులకు ఆదివారం సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో రుద్రాక్ష మాలలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రవాస భారతీయులు రామిరెడ్డి వెంకటరామిరెడ్డి, హైమావతమ్మ దంపతుల దాతృత్వంతో భక్తులకు రూ.20 వేలు విలువ చేసే పంచముఖి రుద్రాక్ష మాలలు అందజేశారు. ప్రధాన అర్చకుడు దీవి అనంతాచార్యులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే చర్యలు

చిల్లకూరు: శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే పీడీ యాక్ట్ పెట్టి జైలుకు పంపిస్తామని చిల్లకూరు ఎస్‌ఐ గోపాల్, రౌడీషీటర్లకు సూచించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఆదివారం రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ గతంలో రౌడీషీటర్లగా ఉన్న వారు ఎలాంటి వివాదాలకు తావులేకుండా ఉన్నట్లు గుర్తిస్తే వారిపై ఉన్న రౌడీషీట్‌ను ఎత్తి వేస్తామని అన్నారు. అలాకాకుండా శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని అన్నారు.

టీచర్‌కు కవితా పురస్కారం



నల్లు రమేష్

దొరవారిసత్రం: ఎక్స్‌రే మాసపత్రిక జాతీయ స్థాయిలో నిర్వహించిన కవిత పోటీల్లో పోలిరెడ్డిపాళెం గ్రామానికి చెందిన నల్లు రమేష్ రాసిన 'వందకోట్ల సినిమా'కు జాతీయ స్థాయి ఎక్స్‌రే ప్రధాన కవిత పురస్కారం వచ్చినట్లు అవార్డు గ్రహిత ఆదివారం తెలియజేశాడు. రమేష్ ఇదే మండలంలోని ఎస్ఎం అగ్రహారం గ్రామ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడుగా విదులు నిర్వహిస్తున్నాడు. ఈ పురస్కారంతో పాటు రూ.10వేల నగదు బహుమతి త్వరలోనే విజయవాడలో అందుకోనున్నట్లు ఆయన తెలిపారు. అవార్డు రావడంపై పలువురు ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

డివైడర్‌ను ఢీకొని కారు బోల్తా



ఘటనా స్థలంలో డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి

దొరవారిసత్రం: నెలబల్లి గ్రామ సమీపంలో కారు అదుపుతప్పి డివైడర్ ఢీకొని బోల్తా కొట్టింది. ఈప్రమాదంలో ముగ్గురు స్వల్పగాయాలతో బయటపడ్డారు. చెన్నై నుంచి గుంటూరుకు కుటుంబసభ్యులతో సుధీప్ వెళుతున్న కారు నెలబల్లి సమీపంలోని మలుపు వద్ద అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణించే సుధీప్, భార్య దివ్య, 11నెలల కుమారుడు హేమంత్ స్వల్పంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన సమయంలో అటుగా వెళుతున్న నాయుడుపేట డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి గమనించి క్షతగాత్రులను పరామర్శించి ఆయన కారులోనే చికిత్స నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ఆసరాగా నిలుస్తూ..చేయూతనిస్తూ!

- వైఎస్సార్ ఆసరాతో ఉపాధిలో దూసుకుపోతున్న మహిళలు
- మండలంలో ఖాయిలా పడ్డ 200 సంఘాల పునరుద్ధరణ
- నిలదొక్కుకున్న సంఘాలు
- గతంలో 752. ప్రస్తుతం 1,048 సంఘాలు



మహిళా సంఘాలకు వైఎస్సార్ ఆసరా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి (ఫైల్)

తడ: డ్వాక్రా సంఘాలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో ఎవరూ ఊహించని రీతిలో శరవేగంగా ముందుకు దూసుకుపోతున్నాయి. హైదరాబాద్‌ను నిర్మించింది నేనే, చంద్రయాన్-3ని తయారుచేసింది నేనే అని గొప్పలు చెప్పే చంద్రబాబునాయుడు యథావిధిగా డ్వాక్రా సంఘాలను నేనే తయారు చేశా అని డబ్బాలు కొట్టడం తప్ప వారికి అందాల్సిన సహకారాన్ని ఏమాత్రం ఇవ్వకుండా కేవలం మీటింగులకు పిలిచేందుకు ఏదో ఒక చెక్కు ఇచ్చే నెపంతో కార్యక్రమాలు పెట్టుకుని వారిని మభ్యపెడుతూ వచ్చారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలన పగ్గాలు చేపట్టాక డ్వాక్రా మహిళల జీవితాల్లో వెలుగులు నిండాయి. చిత్తశుద్ధితో మహిళల ఖాతాల్లో నేరుగా పథకాల సొమ్ము జమ చేసి వారి అభ్యున్నతికి జగన్‌మోహన్‌రెడ్డి పాటు పడుతున్నారు. దీంతో ఖాయిలాపడ్డ డ్వాక్రా గ్రూపులు తిరిగి గాడిలో పడడంతోపాటు మరిన్ని కొత్త గ్రూపులు ఏర్పాటు చేసుకుని వేల సంఖ్యలో మహిళలు తమ కాళ్లపై తాము నిలబడి కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు.

వైఎస్సార్ ఆసరాతో విముక్తి

భారీగా పెరిగిన గ్రూపులు..

గత టీడీపీ ప్రభుత్వం మహిళలను, పొదుపు గ్రూపులను చిన్నచూపు చూడడం, రుణమాఫీ చేస్తామని అబద్ధపు వాగ్దానాలు చేసి చేతులెత్తేయడంతో పొదుపు సంఘాల ఉనికి ప్రమాదంలో పడిపోయింది. జగన్‌మోహన్‌రెడ్డి పాలనా పగ్గాలు చేపట్టాక మహిళలకు అండగా నిలిచి వైఎస్సార్ ఆసరా కార్యక్రమం చేపట్టడంతో మహిళలు మళ్లీ ఉత్సాహంగా ముందుకు వచ్చి తమ సంఘాలను సజావుగా నడుపుకోవడంతోపాటు మరిన్ని కొత్త సంఘాలు ఏర్పడేందుకు బాటలు వేశారు. గతంలో మండలంలో 752 పొదుపు సంఘాల ద్వారా 7,623 మంది పొదుపు మహిళలు ఉండగా అందులో చాలా సంఘాల్లో చంద్రబాబు రుణమాఫీ హామీ ఇచ్చి చేతులెత్తేయడంతో 200 వరకు సంఘాలు సక్రమంగా నడవక సభ్యుల మధ్య తరచూ వివాదాలు నెలకొంటూ మూతబడే పరిస్థితి నెలకొంది. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక అందించిన వైఎస్సార్ ఆసరా ద్వారా ఒక్క తడ మండలంలోనే ఇప్పటి వరకు మూడు విడతల్లో రూ.8 కోట్ల 23 లక్షల నిధులు విడుదల చేసి పాత బకాయిలు తొలగేలా చేసి, గ్రూపులను గాడిలో పడేలా చేశారు. దీంతో పాత గ్రూపులు తమ కార్యకలాపాలు తిరిగి మొదలుపెట్టగా జగనన్న భరోసాతో కొత్తగా మరిన్ని గ్రూపులు నెలకొల్పేందుకు మహిళలు ముందుకొచ్చారు. దీనివల్ల ప్రస్తుతం మండలంలో సభ్యుల సంఖ్య భారీగా పెరిగి 10,670కి చేరుకోవడంతో ఆమేరకు గ్రూపుల సంఖ్య 1,048కి చేరుకున్నాయి. జగన్‌మోహన్‌రెడ్డి సర్కారు అందిస్తున్న ఆసరా, సున్నావడ్డీ, అమ్మఒడి, చేదోడు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో మహిళలు అన్ని రంగాల్లో స్వయం సమృద్ధి సాధించారు. జగనన్న అందించిన భరోసాతో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ద్వారా, బ్యాంకులు అందిస్తున్న సహకారంతో అనుకున్న లక్ష్యాలను చేరుకుంటూ, పొదుపు సంఘాలను సజావుగా నడుపుకుంటున్నారు. వ్యాపారాల ద్వారా వచ్చిన లాభాలతో బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తూ మరింత ఎక్కువ రుణాలు పొందుతూ మహిళలు ముందుకు సాగుతున్నారు.

వైఎస్సార్ ఆసరాతో కష్టాలు తీరాయి



నేను మా గ్రామంలోని పొదుపు సంఘంలో 30 సంవత్సరాలుగా సభ్యురాలుగా ఉన్నాను. పొదుపులో రుణం తీసుకుంటే తిరిగి చెల్లించేందుకు ఇబ్బంది పడేదాన్ని. వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా అందిన నగదు ఎంతో మేలు చేశాయి. దీనితో గ్రామంలో చిన్న కిరాణా కొట్టు పెట్టుకున్నా. వైఎస్సార్ ఆసరాతో జీవితం బాగుపడింది. నేను, నాకుటుంబం సంతోషంగా జీవిస్తున్నాం. ముఖ్యమంత్రికి జీవితాంతం రుణపడి ఉంటాం

-ఈ.లల్లి, చిన్నపనంగాడు

పొదుపు సంఘాలు బాగా నడుస్తున్నాయి



గతంలో సంఘాలు నడవాలంటే బకాయిల గొడవలు ఎక్కువగా ఉండేవి. బ్యాంకుల నుంచి రుణాలు తీసివ్వాలంటే మిగిలిన సభ్యుల్లో సఖ్యత లేకపోవడంతో చాలా గ్రూపుల్లో వివాదాలు నడిచి గ్రూపులు ముందుకు సాగేవి కావు. జగన్‌మోహన్‌రెడ్డి అందించిన వైఎస్సార్ ఆసరా ద్వారా పాత బకాయిలు చాలా వరకు తొలగిపోవడంతోపాటు చేయూత, అమ్మ ఒడి వంటి పథకాల ద్వారా నగదు మహిళల ఖాతాల్లో నేరుగా జమకావడం, బ్యాంకుల నుంచి సున్నావడ్డీకి రుణాలు అందుతుండడంతో సమస్యలు లేకుండా గ్రూపులు ముందుకు సాగుతున్నాయి.

-రాజారెడ్డి, ఏపీఎం

సేవకు సలాం



కరోనా సమయంలో ఇంటికెళ్లి మాస్కులు అందిస్తున్న, గొల్లలమలువు వలంటీర్ రజని

సూళ్లూరుపేట రూరల్: మండలంలోని గొల్లలమలువుకు చెందిన కె.రజని వలంటీర్ సేవలు అందిస్తోంది. ఆమెకు కేటాయించిన 50 ఇళ్ల లబ్ధిదారుల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తోంది. కరోనా సమయంలో కూడా ధైర్యంగా ఇంటింటికి వెళ్లి తన పరిధిలో ఉన్న లబ్ధిదారులకు నిజాయితీగా సేవలు అందించింది. వృద్ధులకు, పక్షవాత మహిళలకు దూరంగా ఉన్న వారికి అందాల్సిన ఫింఛన్లు అందజేసింది. అర్హులైన వృద్ధులకు పింఛన్లు రాకపోయినా అధికారుల వద్ద తిరిగి వృద్ధులకు పింఛన్లు అందేలా చేసింది. చేయూత పథకం అందజేసి మహిళలకు ఆసరాగా నిలుస్తోంది. లబ్ధిదారులకు సరైన పత్రాలు లేకపోయినా అలాంటి వారికోసం వీఆర్వో వద్దకు వెళ్లి సమస్య తెలియజేసి 1బీపత్రాలను అందజేస్తూ లబ్ధిదారులకు కుటుంబసభ్యురాలుగా మారి సేవలు అందించింది.

చేయూత అందేలా చేసింది..



కరోనా సమయంలో కావాల్సిన మందులు వలంటీర్ రజని తెచ్చి ఇచ్చింది. ఎప్పుడు ఫోన్ చేసినా అందుబాటులో ఉండి సేవలు అందిస్తుంది. నా భర్త నేను వృద్ధులం. మమ్మల్ని చూసేవారు లేరు. మా ఇద్దరికి పింఛన్ అందేలా చేసింది. కుటుంబ పోషణకు చేయూత పథకం అందేలా సాయపడింది. ప్రభుత్వం తమలాంటి వారి కోసమే వలంటీర్లను ఏర్పాటు చేసింది - ఆది అంకమ్మ, గొల్లలమలువు

సీఎం సభను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి: ప్రజాప్రతినిధులు, నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు సమష్టి కృషితో ఈనెల 21వ తేదీ వెంకటగిరిలో వైఎస్సార్ నేతన్న నేస్తం ఐదో విడత కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు వస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభను విజయవంతం చేయాలని తిరుపతి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. స్థానిక నేదురుమల్లి బంగ్లా ఆవరణలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆయన డక్కిలి, వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో విడివిడిగా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సభకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా అధికారులు వారి స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నారని, గ్రామాల నుంచి స్వచ్ఛందంగా వచ్చే ప్రజలకు పార్టీ శ్రేణులు అండగా ఉండి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, వైస్ చైర్మన్లు సీహెచ్ ఉమామహేశ్వరి, ఎస్ బాలయ్య, ఆర్టీసీ మాజీ రీజినల్ చైర్మన్ చెలికం శంకరరెడ్డి, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నక్కా వెంకటేశ్వరరావు, పట్టణ కన్వీనర్ జి.ఢిల్లీబాబు, నేతలు చిట్టేటి హరికృష్ణ, ఎల్ కోటీశ్వరరావు, డక్కిలి మండల నేతలు పి.దశరథరామిరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, ఎం.లక్ష్మీనారాయణరెడ్డి, ఎస్ రమణారెడ్డి, ఎంపీపీ గోను రాజశేఖర్, వైస్ ఎంపీపీ గడ్డం సుధీర్‌రెడ్డి, బి.భాస్కర్‌నాయుడు, కె.వేణు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యం



లబ్ధిదారులకు బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

– సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

నాయుడుపేటటౌన్: పేదలతో పాటు అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నారని, మళ్లీ సీఎంను చేసుకునేందుకు అందరూ కంకణబద్ధులు కావాలని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కోరారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మున్సిపాలిటీ పరిధిలోని బిరదవాడ గ్రామంలో ఆదివారం జరిగింది. ఎమ్మెల్యేపై పూలవర్షం కురిపిస్తూ గజమాలతో గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. గడప గడపకు ఎమ్మెల్యే వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ సంక్షేమ లబ్ధిని వివరించి బుక్‌లెట్లు అందజేశారు. పలువురు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ముందుగా ఎమ్మెల్యేతో పాటు ప్రజాప్రతినిధులు జాతీయ రహదారిపై ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి బాటలు వేస్తున్న సీఎం జగనన్నకు ప్రజలు బాసటగా నిలవాలని కోరారు. ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, వైస్ చైర్మన్ వెంకట కృష్ణారెడ్డి, నేతలు టి.సురేష్ రెడ్డి, టి.బలరామిరెడ్డి, టి.మధుసూదన్ రెడ్డి, కలికి మాధవరెడ్డి, ఎంపీపీ ధనలక్ష్మి, వి.కిషోర్‌యాదవ్, ఎం సోమశేఖరరెడ్డి, కె.జయరామయ్య, పి.రాజేష్, జి.సిద్ధయ్య, కె. చెంచయ్య, చంద్రారెడ్డి, భాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

నేడు మర్లపల్లిలో గడప గడపకు..

అన్నమేడు సచివాలయం పరిధిలోని మర్లపల్లి, అన్నమేడు సంబంధించి పలు గ్రామాల్లో సోమవారం సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సారథ్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని రూరల్ జేసీఎస్ కన్వీనర్ ఓట్టురు కిషోర్ యాదవ్ ఆదివారం తెలిపారు. మర్లపల్లిలో ఉదయం 6 గంటల నుంచే కార్యక్రమం జరుగుతుందని పార్టీ శ్రేణులు, అధికారులు పాల్గొనాలని కోరారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ల ఫోన్ నంబర్లు మార్పు

వెంకటగిరి: సిగ్నల్స్ సమస్య కారణంగా డక్కిలి, బాలాయపల్లి మండలాల పరిధిలోని విద్యుత్ సబ్‌స్టేషన్ల ఫోన్ నంబర్లు మార్పు చేశామని ట్రాన్స్‌కో ఏఈ జహీర్ అహ్మద్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. బాలాయపల్లి విద్యుత్‌సబ్‌స్టేషన్ నంబర్ 87126 25677, జయంపు 87126 25679, నిడిగల్లు 87126 25681, గొల్లగుంట 87126 25680 డక్కిలి మండలంలోని డక్కిలి విద్యుత్ సబ్‌స్టేషన్ ఫోన్ నంబర్ 87126 25685, మోపూరు 87126 25683, మాటమడుగు 87126 25682, పాతనాలపాడు (కమ్మవారిపల్లి) 87126 25686, దగ్గవోలు 8712625684గా మార్చబడ్డాయని, గతంలో ఉన్న ఫోన్ నంబర్లు పనిచేయవని ఆయన తెలిపారు. వినియోగదారులు విద్యుత్ సంబంధిత సమాచారం, సమస్యలు తలెత్తిన సందర్భాల్లో సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

పేదలకు చేయూత



ఫల సరుకులు అందిస్తున్న దాతలు

గూడూరురూరల్: స్థానిక డీఎస్ఆర్ కమ్యూనిటీ హాలు ఆవరణలో ఆదివారం సింహపురిరెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ సి.ఆర్.రెడ్డి ఆసరా కార్యక్రమంలో భాగంగా నిరుపేదలకు డాక్టర్ సి.జనార్దన్‌రెడ్డి చేతుల మీదుగా నెలకు సరిపడా ఫలసరుకులు పంపిణీ చేశారు. సంఘ వ్యవస్థాపక ఉపాధ్యక్షుడు బుస్సారెడ్డి దశరథరామిరెడ్డి దాతృత్వంతో మర్లపూడి గ్రామానికి చెందిన చీర్ల అయ్యప్పరెడ్డి కుమార్తె శిరీషకు రూ.12 వేలు ఆర్థిక సాయం అందజేశారు.

పార్టీ బలోపేతానికి పనిచేద్దాం



ఎమ్మెల్యే కిలివేటితో నేతలు

నాయుడుపేట: వైఎస్సార్‌సీపీ బలోపేతానికి పని చేద్దామని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య దేగావారికండ్రిగ నేతలతో సమీక్షించారు. ఆదివారం నాయుడుపేట మున్సిపాలిటీలోని ఎమ్మెల్యే నివాసంలో పార్టీ నేతలతో దేగవారి కండ్రిగ గ్రామాల్లో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లే విషయమై చర్చించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని చిత్తు చేస్తూ తగిన గుణపాఠం నేర్పుదామన్నారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను తిప్పికొట్టారు. పుట్ట వెంకటరమణమూర్తి, డేగా కరుణాకర్‌రెడ్డి, సుగ్గపల్లి దేవేందర్‌రెడ్డి, చింతల మాధవయ్య, వెలగల పొన్ను లక్ష్మయ్య, సిద్ధిలింగం రాజేష్ పాల్గొన్నారు.

బంగారమ్మకు గ్రామోత్సవం



గ్రామోత్సవంలో బంగారమ్మ

చిల్లకూరు: వగరలి గ్రామంలోని మత్స్యకార కాలనీలో వెలసియున్న బంగారమ్మకు ఆదివారం గ్రామోత్సవం నిర్వహించారు. నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న బంగారమ్మ తిరునాళ్ల ముగింపు దశకు చేరుకోవడంతో అమ్మవారి గ్రామోత్సవం నిర్వహించారు. శనివారం రాత్రి నెల్లూరు జిల్లాలోని 25 గ్రామాల మత్స్యకారులు అమ్మవారిని దర్శించుకునేందుకు రావడంతో వగరలి గ్రామం జనంతో కిటకిటలాడింది. జబర్దస్త్ బృందాలు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. 13 సంవత్సరాల తర్వాత అమ్మవారికి తిరునాళ్లు నిర్వహిస్తుండడంతో నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకున్నారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ట్రాక్టర్‌లో గ్రామోత్సవం చేశారు. మత్స్యకార కాపులు రామంగారి మల్లి, అక్కయ్యగారి పెద్ద సుబ్రహ్మణ్యం, కఠారి ఆదిశేషయ్య, జొన్నాడ, ముత్యాల శీనయ్య, పామంజి పోలయ్య, కె.పెద్ద పోలయ్య, అక్కయ్యగారి రామక్రిష్ణ పర్యవేక్షించారు.

కత్తితో బెదిరించారని ఫిర్యాదు

వెంకటగిరిరూరల్(బాలాయపల్లి): వ్యవసాయ పొలంలోని వివాదానికి సంబంధించి బాలాయపల్లి మండలం పాకపూడి గ్రామానికి చెందిన ఉల్లిపాయల చెంచయ్య అనే వ్యక్తిని అదే గ్రామానికి చెందిన మోహన్ అనే వ్యక్తి కత్తితో బెదిరించారని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు బాలాయపల్లి పోలీసులు ఆదివారం మోహన్‌పై కేసు నమోదు చేశారు

జగనన్నకే ముస్లింల మద్దతు



మాట్లాడుతున్న మగ్దూం, సునీల్‌రెడ్డి

గూడూరు రూరల్: రాష్ట్రంలో ముస్లింల మద్దతు సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే ఉందని, రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి ముస్లింలందరూ సహకరించాలని వైఎస్సార్‌సీపీ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి మగ్దూం మోహిద్దీన్ అన్నారు. గూడూరు పట్టణంలోని దర్గా వీధిలో ఆదివారం వైఎస్సార్‌సీపీ ముస్లిం మైనార్టీ కార్యాలయాన్ని యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు సునీల్‌రెడ్డి, మైనార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. మగ్దూమ్ మాట్లాడుతూ 2024 ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మైనార్టీ కార్యాలయాన్ని ప్రారంభించామన్నారు. ముస్లింలందరూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా ఉన్నారని తెలిపారు. సునీల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షాలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై బురదజల్లేందుకు విషప్రచారం చేస్తున్నారన్నారు. ఎవరి పాలనలో ప్రజలకు మేలు జరిగిందో ప్రజలకు తెలుసని, ప్రజలందరూ జగన్‌మోహన్‌రెడ్డికి తిరిగి పట్టం కడతారని తెలిపారు. నేతలు బాబు, జమీర్, షబ్బీర్, కొట్టు అశోక్, సంధాని బాషా, యస్దాన్, అర్షద్, షాకిర్, ఎస్థాని, కరిముల్లా పాల్గొన్నారు.

డిమాండ్లపై దృష్టి పెడదాం



మనోజ్‌ను అభినందిస్తున్న యూనియన్ నేతలు

నాయుడుపేట: రెవెన్యూ ఉద్యోగుల చట్టబద్ధమైన డిమాండ్లపై దృష్టి పెడదామని గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం గూడూరు డివిజన్ అధ్యక్షుడు గిద్దలూరు రమణయ్య అన్నారు. నాయుడుపేట రెవెన్యూ కార్యాలయం వద్ద ఆదివారం గ్రామ రెవెన్యూ అధికారులు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన చిట్టేటి మనోజ్‌కుమార్‌ను సత్కరించారు. అభినందన సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ అధికారులకు ఎన్నో సేవలను అందించిందని చెప్పారు. అయితే మరి కొన్ని న్యాయపరమైన సేవలను ప్రభుత్వం దృష్టిలో పెడతామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సానుకూలంగా తమ సంఘాలకు అన్నివిధాల సహకరిస్తారనే అభిప్రాయం వ్యక్తం చేశారు. చిట్టేటి మనోజ్‌కుమార్ మాట్లాడుతూ బాధ్యతతో సంఘం కోసం పనిచేస్తానని తెలిపారు. ప్రధాన కార్యదర్శి బూతాటి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, వెంకటేశ్వరరాజు, పురందర్, గునపాటి మురళీక్రిష్ణ పాల్గొన్నారు.

న్యూజెర్సీలో పూర్వవిద్యార్థుల సమ్మేళనం



న్యూజెర్సీలో కుటుంబసభ్యులతో హాజరైన పూర్వ విద్యార్థులు

వెంకటగిరి: అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో ఉంటున్న ఎస్వీ యూనివర్సిటీ రసాయన శాస్త్ర పరిశోధక పూర్వవిద్యార్థులు ఆదివారం న్యూజెర్సీలో సమ్మేళనం నిర్వహించారు. మూడు దశాబ్దాలుగా అమెరికా ఫార్మాస్యూటికల్ రంగంలో శాస్త్రవేత్తలుగా స్థిరపడి ప్రపంచ సాయి పరిశోధనల్లో పాలుపంచుకుంటూ ఎప్పుడూ బిజీబిజీగా గడిపే పూర్వవిద్యార్థులు ఆదివారం కలుసుకుని గత స్మృతులను నెమెరు వేసుకున్నారు. ఎస్వీ యూనివర్సిటీలో అనుభవాలను గుర్తుచేసుకుంటూ సంతోషంగా గడిపారు. వివిధ సంస్థల్లో ఉన్నత స్థానంలో ఉన్న హరి, బాలాజి తాతినేని, పుట్టా మల్లిఖార్జున్‌రెడ్డి, ఉక్కాలం మురళి, పోలు రాజేందర్‌రెడ్డి, దొడ్డా రాజశేఖర్ తమతోటి విద్యార్థులతో స్థాయిని మరచి ఒకరినొకరు పలకరింపులతో పులకించిపోయారు. ఇకపై ప్రతి సంవత్సరం అందరూ కలిసి మెలిసి ఆనందాన్ని పంచుకోవడం ఒక సంప్రదాయంగా మలుచుకోవాలని, అమెరికాలో ఉపాధి కోసం వచ్చే తెలుగువారికి తమ వంతు సహకారం అందిస్తూ తర్వాత తరాలకు మార్గదర్శకంగా నిలవాలని వారు తీర్మానించుకున్నారు. కుటుంబసభ్యులతో కలిసి ఆటపాటలతో సందడి చేశారు.

మృతదేహం అప్పగింత

పెళ్లకూరు: మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఆరెళ్ల అశోక్(30) మృతదేహానికి ఆదివారం నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలలో పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. గుర్రప్పతోట గ్రామానికి చెందిన అశోక్ శనివారం రాత్రి రోడ్డు దాటుతుండగా ఆర్టీసీ బస్సు ఢీకొని మృతిచెందిన విషయం తెలిసిందే. అశోక్ మృతితో గ్రామంలో విషాదం నెలకొంది. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా నా కక్షిదారులైన, నెల్లూరు టౌన్ వాస్తవ్యుడు అయిన P. జనార్ధన్ రెడ్డి తండ్రి సుందరరామిరెడ్డి వ్రాయించిన సంజాయిషీ మేరకు ఇవ్వబడిన ప్రకటన.

ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తి: 1.గూడూరు క్రిష్ణమ్మ భర్త గురవయ్య, ఇందుకూరుపేట వాస్తవ్యులు, 2.గూడూరు టౌన్ వాస్తవ్యురాలు కట్టా చిరంజీవులు భర్త శివశంకరయ్య, 3.ఇందుకూరుపేట వాస్తవ్యురాలు గూడూరు ప్రమీల భర్త శంకరయ్య అను పై ముగ్గురు జాయింటుగా 29-12-2008వ నం॥న రిజిష్టరు విక్రయపత్రం నెం: 5321/2008 ద్వారా, కొనుగోలు చేసి వారి హక్కు అనుభవనంలో ఉన్నదని, పై వారిలో 1వ వారైన శ్రీమతి గూడూరు క్రిష్ణమ్మ 19-7-2019వ నం॥ ఆమె భర్త 19-8-2020వ నం॥లలో ఇంటెస్టేటుగా మరణించి వారికి 4గురు కుమార్తెలను వారసులుగా మిగిల్చినారు. అదేవిధంగా 2వ వారైన కట్టా చిరంజీవులు @ చిరంజీవమ్మ భర్త లేట్ శంకరయ్య తే 6-9-2021 దిన ఇంటెస్టేటుగా మరణించినందున, ఆమెకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు కలరని, ప్రస్తుతం షెడ్యూలు దాఖలా ఆస్తిని 1. శ్రీమతి గూడూరు క్రిష్ణమ్మ వారసులు అయిన (i) చింతపంటి జయప్రద, (ii) పుచ్చలపల్లి ధనమ్మ, (iii) పట్నం భవాని, (iv) ముంగర లక్ష్మీ, 2.కట్టా చిరంజీవులు @ చిరంజీవమ్మ వారసులు (i) పురిణి ఉమామహేశ్వరి, (ii) కట్టా పరమేష్, (iii) పసుపులేటి ఇందుమతి మరియు 3వ వారైన గూడూరు ప్రమీల, వారి యొక్క హక్కు అనుభవంలో ఉన్న నదరు పై తెలిపిన వారందరూ జాయింటుగా విక్రయించుట నిర్ణయింపగా, నా కక్షిదారులు కొనుగోలు చేయుటకు నిర్ణయించినారు. కావున షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవ్వరికైన ఎటువంటి విక్రయ అగ్రిమెంట్లు గాని, తనఖాలు గాని, స్వాధీన హక్కులు గాని ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన వారం లోపల ఈ క్రింది అడ్రసు వారికి తెలియపరచవలెను. లేనియెడల ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తి నిర్వివాదమైనదని భావించి, నా కక్షిదారులు కొనుగోలు చేసుకొనుదురు. ఆ పైన షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎటువంటి వివాదములు వేసిన యెడల అవి మా కక్షిదారులపైన బద్ధగించవని తెలియజేయడమైనది.

షెడ్యూలు

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ యిలాకా, గూడూరు రిజిస్ట్రారులో చేరిన, గూడూరు మండలం & మున్సిపాలిటీకి చెందిన తూర్పు గూడూరులోని కోరు మాగాణి భూమి వివరం, పట్టా నెం.1029, సర్వే నెం.808 పూర్తి విస్తీర్ణం య1.62 టు లలో విక్రయ విస్తీర్ణం య0.18 టు దీనికి హద్దులు: తూర్పు : పంట కాలువ, పడమర : సర్వే నెం.813 భూమి, ఉత్తరం : సర్వే నెం.817 భూమి, దక్షిణం : P.పద్మావతి భూమి.

పై హద్దులలో య 0.18 టు భూమి.

K.వెంకటకృష్ణయ్య, B.A., B.L.
న్యాయవాది, 2/226, N R Pet, 6th Cross Road, Gudur. 94401 13977